ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం

వ్యవసాయ వాతావరణ పరిశోధన కేంద్రం

వ్యవసాయ పరిశోధన సంస్థ, రాజేంద్రనగర్, హైదరాబాద్.

## బులెటిన్ నెం. XXXVI/06/2025

# రాష్ట్ర రైతాంగానికి

# వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

తేది: 22.01.2025 (బుధవారం) నుండి 26.01.2025 (ఆదివారం) వరకు

గ్రామీణ కృషి మౌసమ్ సేవ పథకం (GKMS Project)

భారత వాతావరణ శాఖ, న్యూఢిల్లీ.

**గత మూడు రోజుల వాతావరణం:**

గడిచిన మూడు రోజులలో రాష్ట్రంలో వాతావరణం పొడిగా ఉంది. పగటి ఉష్ణోగ్రతలు 28 నుండి 33 డిగ్రీల సెల్సియస్ మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 09 నుండి 19 డిగ్రీల సెల్సియస్ గా నమోదయ్యాయి.

**రాబోవు ఐదు రోజుల వాతావరణ విశ్లేషణ (ఈరోజు మధ్యాహ్నం 1300 గంటల ఆధారంగా):**

హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం రాబోవు ఐదు రోజులలో వాతావరణం ప్రధానంగా పొడిగా ఉండవచ్చును. పగటి ఉష్ణోగ్రతలు 30 నుండి 33 డిగ్రీల సెల్సియస్ మధ్య మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 12 నుండి 19 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.

## వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

- **ఒకే వరి పంట పండించే భూముల్లో ప్రతి మూడు పైర్లకు ఒకసారి లేనిచో ప్రతీ యాసంగిలో ఆఖరి దుమ్ములో ఎకరాకు 20కిలోల జింకు సల్ఫేట్ వేయాలి.**

వరి

- **వరి సాగు చేసే రైతులు వరిగట్లను శుభ్రంగా ఉంచుకోవాలి లేనట్లయితే గట్లమీద ఉండే కలుపు మొక్కలపైన కాండం తొలుచు పురుగు మరియు అగ్గి తెగులు నివసించి వరి పంటను ఆశించును.**
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు వరిలో కాండం తొలుచు పురుగు సోకుటకు అనుకూలం. నివారణకు వరి నారుమళ్ళలో కార్బోఫ్యూరాన్ 3 జి గుళికలను 200 చ.మీ. నారు మడికి (5 సెంట్లకు) ఒక కిలో చొప్పున నారు పీకడానికి వారం రోజుల ముందు చల్లుకోవాలి. ముందు నివారణ చర్యలలో భాగంగా వరి నాటిన 15రోజులకు ఎకరానికి 10కిలోల కార్బోఫ్యూరాన్ 3జి గుళికలను ప్రధాన పొలంలో చల్లుకోవడం ద్వారా కాండం తొలుచు పురుగుతో పాటు ఉల్లికోడును కూడా నివారించవచ్చు .
- ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో వరి నారుమళ్ళలో అగ్గి తెగులు సోకుటకు అనుకూలం. తెగులు గమనించినచో నివారణకు ట్రైసైక్లాజోల్ 0.5 గ్రా. లేదా ఐసోప్రొథైయోలిన్ 0.5 మి.లీ. లేదా కాసుగామైసిన్ 2.5 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- వరిలో ఆకుల కొనలనుండి క్రింది వైపుకు ఎండినట్లయితే బ్యాక్టీరియా ఆకు ఎండు తెగులుగా గమనించవలెను. నివారణకు
  - నత్రజని ఎరువులను వేయడం తాత్కాలికంగా వాయిదా వేయాలి మరియు పొలం నుండి నీటిని తీసివేయాలి.
  - ప్లాంటోమైసిన్ 0.2గ్రా. + కాపర్ ఆక్సి క్లోరైడ్ 3 గ్రా. లేదా అగ్రిమైసిన్ 0.4గ్రా. + కాపర్ఆక్సి క్లోరైడ్ 3గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- **ప్రస్తుత వాతావరణ పరిస్థితులు వరిలో జింక్ దాతువు లోపం ఆశించుటకు అనుకూలం. నివారణకు 2గ్రా. జింక్ సల్ఫేట్ మందును లీటరు నీటికి కలిపి వారం వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి.**

- **ప్రస్తుత వాతావరణ పరిస్థితులు వరిలో కాండం కుళ్ళు తెగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు 1.0 మి.లీ ప్రోపికొనజోల్ లేదా 2.0 మి.లీ హెక్సాకొనజోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.**

మొక్కజొన్న

- పొలంలో పదును ఎక్కువగా ఉండటం , నీరు నిలిచి ఉండడం వలన మొక్కజోన్నలో కాండం కుళ్ళు తెగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు 1 గ్రా. కార్బండజిమ్ లేదా 3 గ్రా. కాపర్ ఆక్సి క్లోరైడ్ మందును లీటరు నీటికి కలిపి మొక్కల మొదళ్ళు తడిచేటట్లు పిచికారి చేయాలి.
- మొక్కజొన్నలో కత్తెర పురుగు గమనించడమైనది. నివారణకు
  - 0.4 మి.లీ. క్లోరంట్రానిలిప్రోల్ లేదా 0.5 మి.లీ. స్పైనటోరం మందును లీటరు నీటికి కలిపి ఆకు సుడుల లోపల తడిచేలా పిచికారి చేయాలి.
  - మోకాలు ఎత్తుదశలో ఉన్న పైరులో ఒక కిలో సున్నం మరియు 9 కిలోల ఇసుకను కలిపి మొక్క సుడులలో వేసి కత్తెర పురుగును నివారించుకోవలెను .

రబి కంది

- **ప్రస్తుత వాతావరణ పరిస్థితులు కందిలో తామర పురుగులు / నల్ల తామర పురుగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు 0.2గ్రా. ఫిప్రోనిల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.**
- **ప్రస్తుత వాతావరణ పరిస్థితులు కందిలో శనగపచ్చ పురుగు ఆశించుటకు అనుకూలం. నివారణకు, ఈ క్రింది సమగ్ర యాజమాన్య పద్ధతులను పాటించాలి.**
  - **శనగ పచ్చ పురుగు లార్వాలను తినుటకు అనుగుణంగా ఎకరాకు 10-15 పక్షి స్థావరాలను ఏర్పరచాలి.**
  - **శనగ పచ్చ పురుగుల ఉనికిని గమనించుటకు ఎకరాకు 4 లింగాకర్షక బుట్టలను అమర్చాలి.**
  - **పురుగు గ్రుడ్లు, తొలిదశ లార్వాల నివారణకు, 5 శాతం వేపగింజల కషాయాన్ని పిచికారి చేయాలి.**
  - **ఉధృతి తక్కువగా ఉన్నప్పుడు 1.5గ్రా. ఎసిఫేట్ లేదా 2మి.లీ. క్వినాల్ ఫాస్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.**
- ఆలస్యంగా విత్తిన కందిలో మారుక మచ్చల పురుగు ఆశించుటకు అనుకూలం. నివారణకు, 2.5 మి.లీ. క్లోరిపైరిఫాస్ లేదా 0.75 మి.లీ. నోవాల్యూరాన్ తో పాటు 1.0 మి.లీ. డైక్లోరోవాస్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

శనగ

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు శనగలో ఎండు తెగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు, 3గ్రా. కాపర్ ఆక్సి క్లోరైడ్ మందును లీటరు నీటికి కలిపి మొక్కల మొదల్ల చుట్టూ పోయడంతో పాటు పైపాటుగా 13-0-45@5గ్రా. పోషకాలను లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

- భూమిలో తేమ తగ్గినప్పుడు లేదా బెట్ట పరిస్థితులలో పంట పూత మరియు కాయ దశలో రైజోక్టోనియా ఎండు తెగులు ఆశించడానికి అనుకూలం. అక్కడక్కడ కొన్ని ప్రాంతాలలో ఈ తెగులు గమనించడమైనది. నివారణకు, అవకాశం ఉన్న చోట తేలికపాటి తడి ఇవ్వవలెను.

## వేరుశనగ

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు వేరుశనగలో తుప్పు తెగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు 2గ్రా. క్లోరోథాలోనిల్ లేదా 2గ్రా. మ్యాంకోజేబ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

## ప్రొద్దుతిరుగుడు

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు ప్రొద్దుతిరుగుడు పంటలో రసంపీల్చే పురుగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు, 2మి.లీ. డైమిథోయెట్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు ప్రొద్దుతిరుగుడు పంటలో శనగ పచ్చపురుగు ఆశించుటకు అనుకూలం. నివారణకు, 0.1గ్రా. థయోడికార్బ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

## కుసుమ

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు నవంబర్ మాసంలో విత్తుకున్న కుసుమ పంటలో పేనుబంక ఆశించుటకు అనుకూలం. నివారణకు, 0.2గ్రా. ఎసిటామిప్రిడ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

## పెసర మరియు మినుము

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు పెసర మరియు మినుములో మారుకా మచ్చల పురుగు ఆశించే అవకాశం ఉన్నది. పురుగు గమనించినట్లయితే నివారణకు, 2.5 మి.లీ. క్లోర్ పైరిఫాస్ లేదా 0.75 మి.లీ. నోవాల్యూరాన్ లేదా 1.0 మి.లీ. డైక్లోరోవాస్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు పెసర మరియు మినుము పంటలో బూడిద తెగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు 0.5 గ్రా. మైక్లోబుటానిల్ లేదా 1 గ్రా. కార్బెండజిమ్ మందును లీటరు నీటికి కలిపి 10-15 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి.
- పెసర మరియు మినిములో పల్లాకు తెగులు గమనించడమైనది. ఒకవేళ తెగులు కొన్ని మొక్కలకు మాత్రమే సోకినట్లయితే తెగులు సోకిన మొక్కలను పొలం నుండి పీకి కాల్చి వేయవలెను.
  - ఎకరాకి 10 పసుపు రంగు జిగురు అట్టలను అమర్చి తెల్లదోమ ఉధృతిని నివారించవలెను.
  - పల్లాకు తెగులు ఉధృతి తక్కువగా ఉన్నప్పుడు 5 మి.లీ. వేపనూనె, తెగులు ఉధృతి పెరిగి వ్యాప్తి చెందకుండా నివారించడానికి 0.2గ్రా. ఎసిటామిప్రిడ్ లేదా 1.5గ్రా. డైఫెన్ థైయూరాన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

## మిరప

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు మిరపలో పేనుబంక ఆశించుటకు అనుకూలం. నివారణకు 1.5గ్రా. ఎసిఫేట్ లేదా 0.5గ్రా. థయామిథాక్సామ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు మిరపలో సెర్కోస్పోర ఆకుమచ్చ తెగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు, 2.5గ్రా. మాంకోజేట్ లేదా 1గ్రా. క్లోరోథాలోనిల్ మందును లీటరు నీటికి కలిపి 10 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు మిరపలో తామర పురుగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు, 1.5 గ్రా. ఎసిఫేట్ లేదా 2 మి.లీ. ఫిప్రోనిల్ లేదా 0.3 గ్రా. థయోమిథాక్సం లేదా 1 గ్రా. డైఫెన్ థయురాన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు మిరపలో తెల్ల నల్లి ఆశించుటకు అనుకూలం. నివారణకు, 0.4గ్రా. ఎమమేక్టిన్ బెంజోఏట్ లేదా 1.5గ్రా. డైఫెన్ థయూరాన్ లేదా 1మి.లీ. స్పైరోమేసిఫెన్ లేదా 0.34మి.లీ. ఫెన్ ప్రోపాత్రిన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

టమాట

- **ప్రస్తుత వాతావరణ పరిస్థితులు టమాటలో ఆకుమాడు తెగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు 3గ్రా. మ్యాంకోజేట్ లేదా 1మి.లీ. ప్రోపికొనజోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.**
- టమాటలో సూది పురుగు నివారణకు
  - ఉధృతిని గమనించడానికి ఎకరాకు 10 చొప్పున లింగాకర్షకబుట్టలు అమర్చుకోవాలి.
  - అజాడిరక్టిన్ (వేపనూనె) 10000 పి.పి.ఎం 2-3 మి.లీ. మందును లీటరు నీటికి కలిపి 10 రోజులకు ఒకసారి పిచికారి చేయాలి.
  - ఈ పురుగుల ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు 1.5 మి.లీ. నోవాల్యూరాన్ లేదా 0.4 గ్రా. ఇమామెక్టిన్ బెంజోయేట్ లేదా 0.25 మి.లీ. ఫ్లూబెండమైడ్ లేదా 0.3 మి.లీ. క్లోరాంట్రానిలిప్రోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు టమాటలో పచ్చదోమ మరియు తామర పురుగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు, 2.0మి.లీ. ఫిప్రోనిల్ లేదా 1.5గ్రా. ఎసిఫేట్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

నిమ్మ

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు నిమ్మలో గజ్జి తెగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు, 2మి.లీ. డైమిథోఏట్ లేదా 0.5మి.లీ. ఇమిడాక్లోప్రిడ్ లేదా 0.5గ్రా. థయోమిథాక్సాం మందును లీటరు నీటికి కలిపి వారం రోజులలో రెండు సార్లు పిచికారి చేయాలి.

మామిడి

- మామిడి పిందె గోళీకాయ పరిమాణ దశలో ఒక తేలికపాటి తడి ఇవ్వడం ద్వారా కాయ బాగా పెరుగుతుంది.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు మామిడిలో తేనెమంచు పురుగు మరియు బూడిద తెగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు,
  - తోట చుట్టూ కలుపు మొక్కలు లేకుండా చూసుకోవాలి.

- ఎకరాకి 40 పసుపు రంగు జిగురు అట్టలు అమర్చుకోవాలి.
- పూమొగ్గ దశలో ఒకసారి ఇమిడాక్లోప్రిడ్ @ 0.3మి.లీ. + అజాడిరక్టిన్ 1500పి.పి.యం @ 5మి.లీ. + హెక్సాకోనజోల్ @ 2మి.లీ. లీటర్ నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి.

- మామిడిలో పూత బాగా రావడానికి చేయవల్సిన యాజమాన్య పద్ధతులు.
  - మోనో పొటసియం ఫోస్ఫేట్ (00-52-34)@ 5 గ్రా.+ ఫార్ములా -4 @ 2గ్రా + ప్లానోఫిక్స్ @ 0.1మి.లీ. లీటర్ నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి.
  - పూత అంతా ఒకేసారి వచ్చాకే నీటి తడులు ఇవ్వాలి
  - పర పరగా సంపర్కం జరిగేటప్పుడు పురుగు మందులు వాడకూడదు.

చెరకు

- చెరకులో పీక పురుగు గమనించడమైనది. నివారణకు,
  - 2.5మి.లీ. క్లోరిపైరిఫాస్ లేదా 0.75మి.లీ. క్లోరాంట్రినిలిప్రోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
  - ట్రైకోగ్రామా ఖిలోనిస్ గ్రుడ్డు పరాన్నజీవిని ఎకరాకు 20,000 చొప్పున చెరకు నాటిన 30 రోజుల వ్యవధిలో 4 సార్లు విడుదల చేయాలి.

ప్రధాన శాస్త్రవేత్త (అగ్రానమి)& అధిపతి